ఖండవల్లిలో గడప గడపకు మనప్రభుత్వం

విశాలాంధ్ర-పెరవలి: మండలంలో గల ఖండవల్లి గ్రామంలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అధికారుల సమక్షంలో ఇంటింటికి వెళ్లి అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కార్చర్ల సీతారామ్ ప్రసాద్, సొసైటీ అధ్యక్షులు కుసుమె సూరిబాబు, మండలం అధ్యక్షులు వీరమల్లు సత్యన్నారాయణ వాలంటీర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లెనిన్‌కు విప్లవ జోహార్లు

విశాలాంధ్ర - ఆలమూరు : ప్రపంచ విప్లవ విజేత, కార్మిక వర్గ నేత కామ్రేడ్ లెలిన్ శత వర్ధంతిని పుర స్కరించుకొని మండల కేంద్రమైన ఆలమూరు సమతా స్వచ్ఛంద సేవా కార్యాలయం నందు సీపీఐ మండల శాఖ ఆధ్వర్యంలో లెనిన్ చిత్రపటానికి సీనియర్ కమ్యూనిస్ట్ జిల్లెల్ల యేసురాజు పూలమాల వేసి ఆయనకు విప్లవ జోహార్లు అర్పించారు. సిపిఐ మండల శాఖ కార్యదర్శి రామకృష్ణ, ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ వి శ్యామ్ రావులపాలెం లేబర్ యూనియన్ అధ్యక్షులు కర్రి రామిరెడ్డి, ఏఐవైఎఫ్ నాయకులు జి ఆనంద్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శిగా సత్తాల

విశాలాంధ్ర - కాట్రేనికోన : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శిగా ముమ్మడివరం నియోజకవర్గం, కాట్రేనికో నకు చెందిన సత్తాల ప్రసా ద్‌ను రాష్ట్ర కమిటీ నియమించింది. సత్తాల గతంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడుగా, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులుగా, బూతు ఇంచార్జీగా పలు పదవులు నిర్వహించారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన ముమ్మడివరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ దాట్ల సుబ్బరాజు(బుచ్చి బాబు), టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మాజీ జడ్పీటీసీ సభ్యులు నాగిడి నాగేశ్వరరావు, టిడిపి మండ ల అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజులకు సత్తాల కృతజ్ఞతలు తెలిపారు.

పూణేలో తలబడనున్న రెజ్లింగ్ విజేతలు

విశాలాంధ్ర - పిఠా పురం : స్థానిక ఓబిఎస్ పాఠశాలలో రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలు జరిగాయి. అయితే ఇక్కడ జరిగిన ఈ రెజ్లింగ్ పోటీలలో ప్రథ‌మ స్థానంలో 30 మందిని ఎంపిక చేశారు. ఆ 30 మందిని ఈనెల 30, 31 తేదీలలో మహారాష్ట్రలో పూణేలో జరిగే జాతీయ రెజ్లింగ్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి పాల్గొంటారని కాకినాడ జిల్లా రెజ్లింగ్ సంఘం అధ్యక్షుడు గుబ్బల ఎలిషా తెలియజేశారు. కాగా ఈ 30 మంది విజేతలకు ఏపీ ఒలింపిక్ సంఘం సీఈవో చంద్రు గోవిం దరాజులు, ఒలింపియన్ ఎంవి మాణిక్యాలరావు, స్థానిక మున్సిపల్ కమిషనర్ పిఎస్ఎల్వీ కృష్ణవేణి, పి సత్యనారాయణ రెడ్డి, జోయల్ డిఎస్‌డిఓ బి మాణిక్యాలరావు, వైస్ చైర్మన్ కొత్తపల్లి పద్మ బుజ్జి, మెడల్స్‌ను ప్రశంసా పత్రాలను అందజేశారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర - ఆలమూరు : మండల కేంద్రమైన ఆల మూరులో డాక్టర్ బొబ్బా జయశ్రీ బాలికోన్నత పాఠశా లలో విద్యనభ్యసించిన 2002 మొదటి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమం ఆదివారం ఆహ్లాదక వాతావరణంలో జరిగింది. పూర్వ విద్యార్థులంతా కలిసి తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని లాయర్ నిమ్మకాయల వెంకట లక్ష్మీ, కనకదుర్గ, వీరకొండ, నాగేశ్వరి నిర్వహించారు. విద్యార్థులు, టీచర్స్ చిన్ననాటి జ్ఞాపకాలను తలచుకుని సంతోషంగా గడిపారు.

అంగన్వాడీలకు పోలీసుల నోటీసులు

విశాలాంధ్ర - కరప : ప్రభుత్వంపై అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ గత 40 రోజులుగా జీతాలు పెంచాలని సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడంతో విజయవాడలో అంగన్వాడీలకు మద్దతుగా సిఐటియు నాయకులు ఆమరణ నిరాహార దీక్షకు పిలుపునిచ్చారు. ఆ దీక్షకు మద్దతుగా అంగన్వాడీలు వెళ్లేందుకు సిద్ధమవుతున్న తరుణంలో కరపలో పోలీసులు అంగన్వాడీ మహిళలకు నోటీసులు జారీ చేశారు. ఎవరైనా ప్రభుత్వానికి విరుద్ధంగా పనిచేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయుట జరుగుతుందని కరప ఎస్సై టి రామకృష్ణ తెలిపారు. ప్రస్తుతం కరప మండలంలో ఎవరిని అరెస్ట్ చేయలేదని ఆయన పేర్కొన్నారు.

బాధితులకు హిజ్ మినిస్ట్రీస్ సహాయం

విశాలాంధ్ర - జగ్గంపేట : ఇటీవల జగ్గంపేట మండలం రామవరం రంగవల్లి నగర్ కాలనీలో సంభవించిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు హిజ్ మినిస్ట్రీస్ ద్వారా సహాయాన్ని అందించారు. హిజ్ మినిస్ట్రీస్ అధినేతలు పాస్టర్ సురేంద్ర, నీలు దంపతులు పాస్టర్ సుదర్శన్, ప్రియ దంపతులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. దీనిలో భాగంగా ఆదివారం సాయంత్రం రంగవల్లి నగర్ కాలనీలో బాధితులకు హిజ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో బాధిత ఏడు కుటుంబాలకు నగదు, బియ్యం ప్యాకెట్లు, కిరాణా నిత్యవసర సరుకులు, వంట పాత్రలు, కూరగాయలు, రేస్ కుక్కర్లు, బకెట్లు, దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నేడు వికసిత్ భారత్ సంకల్పయాత్ర

విశాలాంధ్ర - కాకినాడ : ప్రధాని మోదీ సారధ్యంలోని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర పేరిట అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు చెప్పారు. స్థానిక వివేకానంద పార్క్ ఆవరణలోని రాగిరెడ్డి కళాక్షేత్రంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. సమావేశ ఏర్పాట్లను వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి కమిషనర్ నాగ నరసింహారావు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వ కామర్స్ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి, ఐఏఎస్ అధికారి పియూష్ కుమార్, ఎంపీ వంగా గీత విశ్వనాథ్, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు విచ్చేస్తున్నారన్నారు. దాదాపు 15 కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి ఆయా శాఖల అధికారులు సమగ్ర సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని కమిషనర్ సూచించారు. జడ్పీ సీఈవో రమణారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ నాగేశ్వర్ నాయక్, గృహ నిర్మాణ శాఖ డీఈ సత్యనారాయణ రెడ్డి, స్మార్ట్ సిటీ ఎస్ఈ పి వెంకటరావు, ఈఈ మాధవి, ఎంహెచ్ వో డాక్టర్ పృథ్వి చరణ్, ఏసీపీ నాగశాస్త్రులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మత రాజకీయాలకు బీజేపీ ప్రోత్సాహం

సీపీఐ జాతీయ సమితి సభ్యులు తాటిపాక మధు

విశాలాంధ్ర-రాజమండ్రి: రాజ్యాంగ వ్యవస్థ స్థానే మోదీ ప్రభుత్వం మత రాజకీయాలను ప్రోత్సహిస్తూ రాజ్య వ్యవస్థను ఆయుధంగా వాడుకుంటున్నారని లౌకిక అనే పదాన్ని తొలగించేలా కుట్రలు చేస్తున్నారని సీపీఐ జాతీయ సమితి సభ్యులు తాటిపాక మధు విమర్శించారు. ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయములో సోషలిస్ట్ విప్లవ మహా నాయకులు విఐ లెనిన్ శత వర్ధంతి సందర్భంగా మతం - నెటిరాజకీయం- విస్తరిస్తున్న హిందూ జాతీ యవాదం అనే అంశంపై సదస్సు జరిగింది. దీనికి నగర కార్యదర్శి వి.కొండలరావు అధ్యక్షత వహించారు. ముందుగా లెనిన్ చిత్ర పటానకి పూల దండలు వేసి నివాళలు ఆర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మధు మాట్లాడుతూ దేశ ప్రధాని తన జీవి తంలో అత్యధిక భాగం ఆర్ఎస్ఎస్ ప్రచారకులుగా ఉన్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. వచ్చే ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందాలనే ఉద్దేశంతోనే అయోధ్యను దేశవ్యాప్తంగా ప్రచారం కోసం వాడుకుం టున్నారని దీనికి బడా పెట్టుబడిదారి వర్గం మీడియా వంత పాడుతుందని అన్నారు. మోడీ అధికారంలోకి రాగానే బిజెపి, సంఘ పరివార్‌లు రాజ్యాంగంపై బహుముఖ దాడులకు దిగాయన్నారు. లౌకిక వాదం అనే మాటను తిలోదకాలు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రజలలో అబద్ధాలతోనూ విద్వేషాల తోనూ కూడిన విషపూరిత ప్రసంగాలు చేస్తూ మతం, కులం పేరుతో విద్వేషాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తుందన్నారు. ముస్లింల పైన దళితుల పైన దాడులు చేసేందుకు గాను గోరక్షణ హిందూ దురాభిమానులు ఉపయోగించుకుంటున్నారని, మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపుగా 500 మతోన్మాద ఘటనలు సంభవించాయన్నారు. వీటిలో దాదాపు 600 మంది ప్రాణాలు కోల్పోగా సుమారు 9000 మంది గాయపడ్డారని మధు తెలిపారు. దీర్ఘకా లిక వ్యూహంలో భాగంగా హిందూ జాతీయ వాదాన్ని విస్తరిస్తున్నారని తెలిపారు. అందుకే న్యాయవ్యవస్థ కార్యనిర్వాక వర్గము సైనిక దళాలు ఇతర రాజ్యాంగ వ్యవస్థలైన ఆర్బిఐ సివిసి ఎన్నికల సంఘం విద్యా సంస్థలు వంటివన్నీ ఆర్ఎస్ఎస్ భావ జాలం వ్యాపిం ప చేయడానికి భాగంగానే తమ చెప్పు చేతల్లో ఉంచు కొనే దీర్ఘకాలిక వ్యూహంలో భాగంగానే మోడీ పరిపా లన సాగుతుందన్నారు. బిజెపి పాలనలో దేశం ఆర్థి కంగా కుంటిబడిందని, నిరుద్యోగం తీవ్ర స్థాయిలో ఉందని ప్రభుత్వం రంగ సంస్థలను కారు చౌకగా బడా కార్పొరేట్ వ్యక్తులకు దాసోహం చేస్తున్నారని అన్నారు. వ్లదీమిర్ ఇల్యిచ్ లెనిన్ ప్రపంచ కమ్యూ నిస్టు ఉద్యమానికి, యావత్తు ప్రపంచ అభ్యుదయ మానవాళికి వేగుచుక్క అని మధు అన్నారు. లెనిన్ అనేక రచనలు చేశారన్నారు. 1893 నుండి 1923 దాకా 30 ఏళ్లలో ఆయన వందల పుస్త కాలు వేలకొలది వ్యాసాలు, ఉత్తరాలు రాసి అనేక పార్టీ మహాసభల్లోను సోవియట్ల మహాసభల్లోనూ శ్రామిక ప్రజల సమావేశాల్లోనూ నివేదికలు ఉపన్యాసాలు ఇచ్చిన మహా గొప్ప విప్లవకారుడు లెనిన్ అన్నారు. శాస్త్రీయ కమ్యూనిజం భావాలను ప్రపంచవ్యాప్తంగా ప్రసారం చేశారన్నారు. మార్క్స్, ఏంగెల్స్ సిద్ధాంతాన్ని అభివృద్ధి చేసి ప్రపంచ కార్మిక వర్గ ఉద్యమాన్ని ఎదుర్కునే కర్తవ్యాలకు బోధించారన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని మధు పిలుపుని చ్చారు. ఈ సదస్సులో జట్ల లేబర్ యూనియన్ అధ్య క్షులు కుంద్రపు రాంబాబు, పార్టీ నాయకులు సేపని రమణమ్మ, బేగం, ఉమ, ఎం. సాగర్, నాగేశ్వరావు, కొండవతి, సుజనమ్మ తదితరులు ప్రసంగించారు

కార్మిక వర్గం విప్లవ చైతన్యాన్ని అలవర్చుకోవాలి

కామ్రేడ్ లెనిన్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర - సామర్లకోట : కామ్రేడ్ విఐ లెనిన్ శత వర్ధంతి సందర్భంగా కార్మిక వర్గం పోరాట కర్తవ్యాలు అనే అంశంపై స్థానిక ఏఐటియుసి కార్యాలయంలో సీపీఐ సామర్లకోట శాఖ ఆధ్వర్యంలో సదస్సు నిర్వ హించారు. దీనికి పట్టణ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి పెదిరెడ్ల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు పాల్గొని ప్రప్రథమ సోషలిస్టు రాజ్య నిర్మాత, అక్టోబర్ విప్లవ మహానాయకుడు విఐ లెనిన్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ప్రపంచ మాన వాళి విముక్తికి మహోన్నత సిద్ధాం తాన్ని మార్క్స్, ఏంగెల్స్‌లు అందిస్తే దానికి అప్పటి నిర్దిష్ట పరిస్థితులలో తన ఆలోచనలను చేర్చి ఆచర ణలో పెట్టి ప్రపంచంలోనే మొట్టమొదటి సామ్యవాద కలను సాకారం చేసిన మహానేత లెనిన్ అన్నారు. లెనిన్ అనే పేరు మూడు అక్షరాలే కాని ప్రపంచ ప్రజలందరికీ విముక్తి ఆయుధపు ధ్వని అని ఆయన బతికింది యాభై నాలుగేండ్లే కావచ్చు కానీ వందేళ్ల తర్వాత కూడా ఆయన అందించిన విప్లవ విద్యుత్ సరఫరా అవుతూనే ఉందని ఆయన అన్నారు. ప్రపం చంలో అభివృద్ధి చెందిన దేశాలలో పెట్టుబ డిదారీ ఆర్థిక వ్యవస్థలు సంక్షోభంలోకి పోతున్నాయని, ప్రజ లు పెద్దయెత్తున తమ ఇక్కట్లపై నిరసనలు తెలుపుతున్నారని వీటిని అణచేందుకు ఫాసిస్టు తరహా పాలన విస్తరిస్తోందని అయినా చరిత్ర గమనంలో విముక్తి పథం ఆగదని లెనిన్ సజీవంగా మనకు స్ఫూర్తిని ఇస్తూనే ఉంటాడని మధు అన్నారు. అతని జీవన విధానమూ కమ్యూనిస్టులకు శిరోధార్యం కూడా. నిబద్ధ కార్యకర్తలుగా నిలబడటానికి ఆయన జీవితం స్ఫూర్తినిస్తుందని లెనిన్ జీవన విధానం, ప్రపంచ నేతలందరికీ నిన్న, నేడు, రేపు సదా ఆదర్శనీ యమని ఆయన అన్నారు. ప్రపంచ భూ భాగంలో ఆరవవంతున్న సువిశాల రష్యా అధినేత అయ్యాక కూడా లెనిన్ నిరాడం బరత, వినమ్రత, నైతిక మానవీయతలతో కూడిన జీవన విధానం కొనసాగిందిని లెనిన్ మనసు, మాట, చేతలకు ఎన్నడూ తేడా కనిపించలేదని సమసమాజపు వెలుతురు కోసం తనను కొవ్వొత్తిలా కరిగించుకున్నాడని అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడ కొండ, ఏఐటియుసి రాష్ట్ర నాయకులు పిఎస్ నారాయణ, సామర్లకోట మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బచ్చ శీను, కసింకోట ఆనందరావు, పిఠాపురం మున్సిపల్ కార్మికుల నాయకుడు రామకృష్ణ, సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు ఎలిశెట్టిరామదాసు, కమ్యూనిస్టు పార్టీ నాయకులు సప్త సూరిబాబు, బర్ల లక్ష్మీనారాయణ, ఆడప చిట్టిబాబు, దరంపూడి రాజు, అల్లూరి భద్రం, సోమాధుల సింహాచలం, మంగళగిరి దుర్గా మనమ్మ మనీ, అల్లం అప్పారావు, గూడూపు బాలయ్య, చెన్నవెంకటేశ్వర్లు తదితర కార్మికులు, నాయకులు భారీగా పాల్గొన్నారు.

వైసీపీలోకి భారీగా చేరికలు

విశాలాంధ్ర - రావులపాలెం : సర్పంచ్ దూలం వెంకటలక్ష్మి సత్తిబాబు ఆధ్వర్యంలో 2 బస్సులలో, బైక్‌ల మీద వచ్చి ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి సమక్షంలో 250 మంది టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు వైసీపీలో చేరారు. కొత్తపేట నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపి, పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరికి సంక్షేమాన్ని అందిస్తూ, అందరి ఇంటికి పెద్దకొడుకులా అన్ని విధాలా ఆదుకుంటున్న చిర్ల జగ్గిరెడ్డి వెంటే మేము నడవాలనుకొని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు బడుగువానిలంక గ్రామస్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేసారు. వారి భవిష్యత్తుకే గారంటీ లేని పార్టీ ఇప్పుడు మళ్లీ ప్రజలను మోసం చెయ్యడానికి బూటకపు హామీలతో సిద్ధం అయిందని తెలియచేశారు. ప్రతీ ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి, కండువాలు కప్పి ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారు: దూలం పండు, దూలం మనోహర్, దాసరి పెద్ద, అడ్డగళ్ల గోవింద్, పసుపులేటి దుర్గాప్రసాద్, బండారు శ్రీను, బండారు లక్ష్మణ్, వీధి వెంకట సత్యనారాయణ, దూలం దుర్గాభవాని, దూలం అరుణ, దూలం ధనలక్ష్మి, సారిపల్లి సత్యవతి, బత్తుల లక్ష్మి, గారపాటి లక్ష్మి, గట్టి నాగజ్యోతి, దూలం వెంకటలక్ష్మి, మారిశెట్టి వనిత, ఏజెండ్ల గౌరీలక్ష్మి, వెలక్కాయల సత్యవతి, సిద్దే నాగలక్ష్మి, నంద్యాల నాగలక్ష్మి, సత్యనారాయణ, కొత్తపల్లి నాగమణి, అన్యం ఆదిలక్ష్మి, పట్టపగలు నాగలక్ష్మి, బొరుసు దుర్గ, నాగిరెడ్డి నాగమణి, పి పద్మావతి, పి భాగ్యలక్ష్మి, యాళ్ల వెంకటరమణ, తమ్మన వరలక్ష్మి, బత్తుల లక్ష్మి, దూలం వరలక్ష్మి, దేవర సీత, దేవర ధనలక్ష్మి, దూలం సీతామహాలక్ష్మీ, బాల విజయదుర్గ, పుట్టి వెంకటేష్, కానుమోను ఆదిత్య, బడుగు వెంకటరావు, వరసాల వీరవెంకటరావు, గుండుపల్లి జార్జి తదితరులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ వీరా గంగరాజు, ఆలమూరు ఏఎంసి డైరెక్టర్ కటారి కుమారి గంగరాజు, దూలం లోకేష్, దూలం ఆదినారాయణ, పంతం పొన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా శ్రేయస్సుకే శ్రీరామకోటి నామాలు

విశాలాంధ్ర - రాజానగరం : నియోజకవర్గంలోని ప్రజల శ్రేయస్సు, ఆయురారోగ్యా లతో ఉండాలనే సంకల్పంతో తమ విద్యార్థులు సహకా రంతో పూర్తి చేసిన శ్రీరామ కోటి నామాలను పుస్తకాలను బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మకు అందించినట్లు గాయత్రి విద్యాసంస్థలు కార్యదర్శి వివిఎస్ఎన్ మూర్తి అన్నారు. మండలంలోని కానవరం గ్రామంలోని గాయత్రి విద్యాసంస్థల్లో,విద్యార్థులు,వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,సిబ్బంది సంయుక్తంగా గత మూడు రోజులుగా చేపట్టిన శ్రీరామకోటి నామా రచనను భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు. దీనిలో భాగంగా రాజమహేంద్రవరంలోని సామవేదం షణ్ముఖ శర్మకి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోధ్యలో నేడు జరగనున్న శ్రీరాముని విగ్రహప్రతిష్ట లో తమ వంతులో భాగంగా గాయత్రి విద్యార్థులు,వారి తల్లితండ్రులు మరియు శ్రేయోభిలాషుల సహాయ సహకారంతో శ్రీరామ కోటి 1,11,23,833 (కోటి 11 లక్షల నామాలు) భక్తి శ్రద్ధలతో పూర్తి చేసినట్లు చెప్పారు. విద్యాసంస్థలు ప్రిన్సిపల్ దేవి బంగారం మాట్లాడుతూ కోటి 11 లక్షల నామాలు మూడు రోజుల్లోనే పూర్తి చేయడం జరిగిందన్నారు. అనంతరం శ్రీరామ కోటి వ్రాసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

ఎమ్మెల్యే వేగుళ్ళకే సీటు

మండపేట బహిరంగసభలో బాబు క్లారిటీ

విశాలాంధ్ర - మండపేట : టీడీపీ జనసేన కూటమి ఏర్పడినప్పటి నుంచి మండపేట అసెంబ్లీ నియోజకవర్గం సీటుపై సర్వత్రా ఆసక్తి నెలకొని ఉంది. జిల్లాలోనే మండపేటకు ఓ ప్రత్యేక స్థానం ఉండడంతో అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంతటా ఈ సీటుపై ఉత్కంఠ నెలకొంది. అయితే ఈ రెండు పార్టీలు కూడా సీటును ఏ పార్టీ అభ్యర్థికి ప్రకటించినా ఉమ్మడిగానే కలిసి పని చేస్తామని చెప్పినప్పటికీ సీటు కోసం ఎవరికి వారు ముమ్మర ప్రయత్నాలు చేయసాగారు. ఈ నేపథ్యంలో శనివారం మండపేటలో నిర్వహించిన బహిరంగ సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు తన ప్రసంగం మధ్యలో మాట్లాడుతూ మండపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వర రావును ఇక్కడి ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని ప్రకటించడంతో సభలో హర్షధ్వానాలు మిన్నంటాయి. మండపేట రా కదలిరా సభావేదిక సాక్షిగా చంద్రబాబు క్లారిటీ ఇవ్వడంతో టీడీపీ శ్రేణులు కేరింతలు కొట్టాయి. దీంతో టీడీపీ జనసేన కూటమిలో భాగంగా అదే సభకు హాజరై బాబు పక్క సీట్లో కూర్చొన్న జనసేన పార్టీ ఇన్ ఛార్జ్ వేగుళ్ల లీలాకృష్ణ ఒక్కసారిగా ఖంగు తిన్నట్టు అయింది. ఇప్పటివరకు మండపేట సీటు తనదేనని చెప్పు కొచ్చిన లీలాకృష్ణ ముఖం ఢీలా పడ్డట్టయింది. అంతేగాక అదే సభకు హాజరైన లీలాకృష్ణ అభిమానులు, జన సైనికులు కూడా ఆమాట విన్నతర్వాత నిరుత్సాహానికి లోనయ్యారు. సీటు ఎవరికొచ్చినా గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తామని ఇరువురు నాయకులు మేకపోతు గాంభీర్యం ప్రదర్శించినప్పటికీ మా నాయకుడి కంటే మా నాయకుడికే సీటు అని రెండు పార్టీల్లో కార్యకర్తలు కూడా ప్రచారం చేసుకున్న విషయం విధితమే. అయితే సభలో జోగేశ్వరరావును గెలిపించుకోవాలన్న చంద్రబాబు మాటలు లీలాకృష్ణ అభిమానుల గుండెలు గుబేల్ మనిపించాయి. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ మండపేట నియోజకవర్గంను తాను 43 ఏళ్ళుగా చూస్తున్నానని ఈ నియోజకవర్గం ప్రశాంతంగా ఉండే ప్రాంతమని మండపేట గొప్పతనాన్ని కొనియాడారు. ఇప్పుడున్న మండపేట నియోజకవర్గం గతంలో ఆలమూరుగా ఉన్నప్పటి నుంచి ప్రశాంత వాతావరణం కలిగిన ప్రాంతంగా ఉందన్నారు. మండపేటలో వేగుళ్ళ జోగేశ్వరరావుకు మూడు సార్లు విజయాన్ని అందించారని గుర్తు చేస్తున్న సమయంలో వెంటనే ఎమ్మెల్యే వేగుళ్ళ సీట్లోంచి లేచి సభలోని వారందరికీ రెండు చేతులు జోడించి నమస్కరించారు. అశాంతితో ఉన్న నియోజకవర్గంలో ప్రశాంత కావాలంటే ఎమ్మెల్యే వేగుళ్లను మళ్ళీ గెలిపించుకోవాలని బాబు కోరారు. రౌడీయిజానికి భయపడో, కులం మతం అని రెచ్చగొట్టినా ఆ కులం మనల్ని కాపాడే పరిస్థితి ఉండదన్నారు. అదే సమయంలో ప్రజలకు అభివృద్ధి కూడా అవసరమన్నారు. ఇవన్నీ జరగాలంటే టీడీపీ జనసేన కార్యకర్తలు కలిసి పనిచేసి ఎమ్మెల్యే వేగుళ్లను గెలిపించుకు తీరాలని బాబు పిలుపునిచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వ కుల గణన మోసపూరితం

విశాలాంధ్ర - కాకినాడ : రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం కుల గణన మోసపూరిత రీతిలో చేస్తుందని ఆంధ్ర కాపు సద్భావన సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి యేసుదాసు ఆరోపించారు. కాపు కళ్యాణ మండపంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆధ్వ ర్యంలో ఒక విధానంలో సంబంధిత అధికారు లతో సమగ్రంగా సర్వే చేయించి అపుడు రాష్ట్ర ప్రభుత్వం కుల గణన చేయించాలని డిమాండ్ చేశారు. ఏదైనా ఒక గ్రామం, ఒక డివిజన్‌నీ తీసుకుని కుల గణన చేస్తారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఇప్పటివరకు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం నియమించుకున్న వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఒక యాప్ రూపొందించి వెలి ముద్రలు సేకరిస్తు ఓటిపి ద్వారా సేకరించే కార్యక్రమం చేస్తున్నారని ఇది ముమ్మాటికీ ప్రజలను మోసం చేసే ధోరణిలో జరుగుతుందని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యావంతులు ఉండే పరిస్థితి ఉండదు అలాంటి గ్రామాల్లో వృద్ధులు ఓటిపి ఎలా చెప్తారని ప్రశ్నించారు. కాపు, తెలగ, ఒంటరి బలిజ కులాలు ఈ కుల గణనను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కేవలం కాపులను తక్కువ పర్సెంట్ చూపించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందన్నారు. వాలంటీర్ల ద్వారా కాకుండా ప్రభుత్వ అధికారులతో చేయించాలని, వాలంటీర్ ద్వారా చేయించడం వెనుక మీ ఉద్దేశ్యం ఏంటి అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తో సర్వే చేసిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఒక ఫార్మెట్ పెట్టి కుల గణన చేయాలని డిమాండ్ చేశారు. కాపులను ఢీ గ్రేడ్ చేయాలనే ప్రభుత్వం ఒక పథకం ప్రకారం పన్నిన పన్నాగమే ఈ కుల గణన అన్నారు. ఈ మీడియా సమావేశంలో కాపు సద్భావన సంఘం ప్రధాన కార్యదర్శి చిట్నీడి శ్రీనివాస్, బసవా ప్రభాకరరావు, అడపా ప్రకాష్ నాయుడు, బాజిబోయిన వెంకటేష్ నాయుడు, రంగ నాయకులు, దామిశెట్టి శ్రీనివాస్, నూకల బలరాం జంక్షన్ బాబ్జీ,గుంతముక్కల విష్ణు, కొప్పిశెట్టి శ్రీను, కోన ఉమేష్, గొల్లపల్లి లక్ష్మణరావు, బావిరెడ్డి నిరంజన్ నాయుడు, సిద్ధు నూకరాజు, తుమ్మల శ్రీనివాస్, కొమ్మర్తి కోటేశ్వరరావు, వాసిరెడ్డి జ్యోతి, వీర కుమార్, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

తలారికి సహకరిస్తారా.. చేయిస్తారా?

విశాలాంధ్ర-కొవ్వూరు: ముఖ్య మంత్రి జగన్ రాబోయే ఎన్నికల్లో భాగంగా అనేక నియోజవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలు మారుస్తూ మరో వైపు మంత్రుల స్థానాలను సైతం మారుస్తూ ముందుకు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో కొవ్వూరు నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న హోం మంత్రి తానేటి వనితను గోపాలపురానికి గోపాలపురానికి ప్రాతినిధ్యం వహిస్తున్న తలారి వెంకట్రావును కొవ్వూరు మారుస్తూ నాలుగో జాబితాలో ప్రకటించారు. అయితే కొవ్వూరు నియోజకవర్గానికి కొత్తయిన తలారి వెంకట్రావును వైకాపాశ్రేణులు ఎంతవరకు ఆమోదిస్తారనే విషయం ప్రశ్నార్ధకంగా మారింది. ఎందుకంటే 2014 ఎన్నికల్లో తానేటి వనిత మాజీ మంత్రి కే.ఎస్ జవహర్‌పై పోటీ చేసి ఓటమి చెందారు. అయితే ఆ ఓటమిని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వనిత అప్పటినుంచి కొవ్వూరు నియోజకవర్గంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి 2019 ఎన్నికల వరకు ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ ఇచ్చిన ప్రతి ఆదేశాన్ని పాటిస్తూ రాత్రి సైతం గ్రామాలలో ఉండి పల్లెనిద్ర నిర్వహించి ప్రజల కష్టాలను స్వయంగా చూసి వారి సమస్యలపై పోరాడారు. ఈ కష్టానికి ఫలితంగా 2019 ఎన్నికల్లో ఆమె అఖండ మెజార్టీతో గెలుపొంది మొదటి మంత్రివర్గంలోనే స్త్రీ శిశు సంక్షేమ శాఖకు మంత్రిగా ఎంపికయ్యారు. రెండోసారి మంత్రివర్గ విస్తరణలో ఏకంగా హోం మంత్రి స్థాయికి ఎదిగారు. దీంతో మంత్రి వనిత పనితనంతో అధిష్టానం మెప్పును పొందటమే కాక ప్రజల్లో సైతం తనదైన శైలిని నిరూపించుకున్నారు. అదేవిధంగా తలారి వెంకట్రావు కూడా కొత్తగా వచ్చి విజయం సాధించగలరా లేదా మరో ఐదు సంవత్సరాలు పాటు ఆగాల్సి ఉండాలా అన్న అభిప్రాయాన్ని ఇక్కడి ప్రజలు పార్టీ అభిమానులు వ్యక్తం చేస్తున్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని టచ్ చేస్తే సత్తా చూపిస్తాం

విశాలాంధ్ర - జగ్గంపేట : విజయవా డలో ఆవిష్కరించిన అంబేద్కర్ విగ్ర హాన్ని టచ్ చేసి చూడు ఎస్సీ, ఎస్టీల సత్తా ఏమిటో చూపిస్తామని ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కె జాన్ వెస్లీ అన్నారు. పొన్నూరు మాజీ ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర అంబేద్కర్ విగ్రహాన్ని తొల గించి వేరే చోటున ఏర్పాటు చేస్తానని చేసిన వ్యాఖ్యలను ఆయన స్పందించారు. ఆది వారం జగ్గంపేట శివారు గోకవరం రోడ్డు కోళ్ళ ఫారం కాలనీ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నరేంద్ర చేసిన వ్యాఖ్యలు ఎస్సీ, ఎస్టీ ప్రజలను రెచ్చగొట్టే విధంగా ఉన్నాయన్నారు. నరేంద్ర పై పోలీస్ స్టేషన్‌లలో కేసు నమోదు చేయాలని, ఆ వ్యాఖ్యలు ఎస్సీ, ఎస్టీ మనోభావాలు దెబ్బ తినే విధంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆరుగొల్ల పండు, గోరింత అప్పులరాజు, శ్రీమంతుల విజయ భాస్కర్, బారింగుల నాగు, గుడాల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

దూళిపాళ్ల వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి : పొన్నూరు మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు జుత్తుక నాగేశ్వరరావు డిమాండు చేశారు. ఆదివారం మండలంలోని రామవరం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ నిన్న ధూళిపాళ్ల నరేంద్ర మాట్లాడిన ఆ మాటలను వెనక్కి తీసుకుని అంబేద్కర్‌కు పాలాభిషేకం చేయాలన్నారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో ఆయనకు ఈ రాష్ట్ర దళిత ప్రజలందరూ తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

జైశ్రీరామ్ జెండాలు పంపిణీ

విశాలాంధ్ర - మండపేట : సీతారామచంద్రమూర్తుల అనుగ్రహంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి రెడ్డి రాధాకృష్ణ ఆకాంక్షించారు. మండపేట చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కాళ్ళకూరి నాగబాబు ఆధ్వర్యంలో పట్టణంలోని వ్యాపార దుకాణాలకు జై శ్రీరామ్ జెండాలు పంపిణీ చేశారు. రాజబాబు ముఖ్య అతిథిగా విచ్చేసి జెండాలు పంచారు. రేపు అయోధ్యలో జరిగే బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకుని ప్రతి ఇంటిపైన ప్రతి షాపుముందు రాములోరి జెండాలు ఎగురవేయాలనే సంకల్పంతో చాంబర్ ఆఫ్ కామర్స్ తరపున నాగబాబు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ పెంకే గంగాధర్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, చాంబర్ కన్వీనర్ మీగడ శ్రీనివాస్, చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు బొల్లం రెడ్డి సత్యనారాయణ, చెన్నా గాంధీ, చారుగుళ్ళ జిమ్మీ, కాళ్ళకూరి అయ్యప్ప, బోనగిరి రామకృష్ణ, వైసీపీ నాయకులు సూరంపూడి సత్య ప్రసాద్, పిఠాపురం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న అయోధ్య రామ మందిర చిత్రం

విశాలాంధ్ర - కాట్రేనికోన : అఖండ భారతావని ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మహోత్సవం..భారతదేశం అంతటా..ఒకటే నినాదం. జై శ్రీరామ్..జై శ్రీరామ్.. ఆచంద్రతారార్కం..జై శ్రీరామ్..ఎన్నో వందల సంవత్సరాల ఎదురుచూపు..అందరి ప్రజల ఏకైక సంకల్పం..అయోధ్య రామమందిర నిర్మాణం..రేపటి రోజున అయోధ్యలో సీతారామచంద్రుల ఆలయ ప్రతిష్ట కార్యక్రమం ప్రధానమంత్రి నరేంద్రమోడీ సమక్షంలో జరగడం అదృష్టంగా భావిస్తూ అయోధ్య రామాలయ ప్రతిష్ట కోసం ఆంజనేయ స్వామీ వారుతమ గురుదేవుల శ్రీ రాముల వారిని సీతాసమేతంగా తోడ్కొని రావడం..ఇంద్రాది ముక్కోటిదేవతలు పువ్వుల వర్షం కురిపిస్తూ...ఆశేష భక్తసందోహం జై శ్రీరామ్ నినాదాలతో.. ఆలయ ప్రాంగణం మారుమోగుతున్న భావనలో భారతావనికి ఇక నుండీ అశేషమైన కీర్తి ప్రతిష్టలని పొందాలని కోరుకుంటూ..కాట్రేనికోనకు చెందిన ప్రముఖ చిత్రకారుడు అంజి ఆకొండి నీటి రంగుల చిత్రాన్ని గీశారు. ఈ అద్భుత చిత్రం అందరినీ ఆకట్టుకుంటోంది. చిత్రకారుడు అంజని పలువురు అభినందించారు.

ఘనంగా జనసేన కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర - రాజానగరం : రాజానగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన జనసేన పార్టీ కార్యాలయాన్ని జన సైనికులు నడుమ ఆదివారం ఘనంగా ప్రారంభించారు. జనసేన పార్టీ ఆవిర్భవించి దశాబ్దకాలం అవుతున్నప్పటికి నియోజకవర్గ కేంద్రమైన రాజానగరంలో పార్టీ కార్యాలయం లేని లోటు జనసేన నాయకులకు నేటికీ నెరవేరింది. దీనిలో భాగంగా స్థానిక శ్రీరాంనగర్ లోని తోట రామకృష్ణ నివాసం నుంచి పార్టీ నాయకులు మోటార్ ర్యాలీగా పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు.మార్గ మధ్యలో రామాలయంలో ప్రత్యేక పూజలు జరిపించి,పార్టీ కార్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆపార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో మహిళా సాధికార కమిటీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి,పార్టీ మహిళా నాయకులు తోట వరలక్ష్మి సంయుక్తంగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అలాగే స్థానిక బస్టాండ్ కూడలిలో స్థాపించిన పార్టీ జెండాను పార్టీ మహిళా సాధికార కమిటీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి ఆవిష్కరించారు.తొలుత కార్యాలయం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు.ఇటీవలే పార్టీలో చేరిన పలువురు పార్టీ ఇన్ ఛార్జ్ బత్తులకు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.